నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 18 సెప్టెంబరు 2024 | పేజీలు 8

### సుగంధ ద్రవ్యాలతో 63 అడుగుల
# మట్టి గణపయ్య నిమజ్జనం


63 అడుగుల మట్టి వినాయకుడు

- పర్యావరణ హితం కోసం పాటుపడదాం
- విశేష పూజలతో మట్టి గణపయ్య నిమజ్జనం
- ఆకట్టుకున్న చిన్నారుల కోలాటం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్:** నగరంలోని తుంగాతీరాన శ్రీలక్ష్మినరసింహ స్వామి వినాయక భక్త బృందంలో కొలువుతీరిన 63అడుగుల దత్తాత్రేయ అవతార మట్టి గణనాథ విగ్రహ నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాల ఉచ్చరణ, అశేష భక్త జనం నడుమ సుగంధ ద్రవ్యాలతో మట్టి గణపయ్యను కొలువుతీర్చిన ప్రదేశంలో ఫైర్‌ఇంజన్‌ల సహాయంతో నీటిని చల్లుతూ నిమజ్జనం చేశారు. అంతకుముందు కర్నూలు నగర పాలక సంస్థ మేయర్ బి.వై.రామయ్యతోపాటు కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి సతీసమేతంగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, ప్రాంతీయ నాయకులు ప్రసాద్, గణేష్ ఉత్సవ కమిటీ నగర అధ్యక్షుడు డాక్టర్ మోక్షేశ్వరుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తుంగా తీరాన పర్యావరణ హితం

మిగతా 2లో


చిన్నారులు కోలాటం ఆడుతున్న దృశ్యం


నిమజ్జనంలో పాల్గొన్న మేయర్ రామయ్య,ఎస్వీ దంపతులు

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా-2024 భాగంగా కలెక్టరేట్ నుంచి రాజ్ విహార్ వరకు ర్యాలీ, మానవహారం కార్యక్రమాన్ని జేసీ, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ బి.నవ్య మాట్లాడుతూ జన్‌భగీదారీ ద్వారా ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. శుభ్రత మీద డ్రైవ్ జరుగుతుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ దేశప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హీసేవా-2024 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అక్టోబర్ 2వతేదీ వరకు వివిధ కార్యక్రమాలు

మిగతా 2లో

# స్వచ్ఛతా హి సేవలో భాగస్వాములు కావాలి

➲ నంద్యాల కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా,

మిగతా 2లో



మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

### ఉమ్మడి ప్రభుత్వం వందరోజుల పాలనలో
# ప్రజలకు చేసిందేమిటి..?

- వంద రోజుల పాలనపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు..
- ప్రజల దృష్టి మరల్చడానికే రీ సర్వే స్థానంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ పేరుతో కొత్త జీవో..
- ఎన్నికల హామీల అమలుపై ప్రజల్లో అనుమానం

**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ఉమ్మడి పార్టీలు అధికారం చెప్పట్టి నీటితో వంద రోజులు పూర్తిచేసుకుంది. రాష్ట్ర భవిష్యత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే అని ప్రజలు భారీగా టిడిపి జనసేన బీజేపీ పార్టీలకు ఓట్లు వేసి గెలిపించారు. అప్పులో కురుకపోయిన ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల సమయంలో అమలుసాధ్యం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇటు వైసిపి నాయకులో వినిపిస్తున్నా మాట, ఇచ్చిన హామీలు ఎప్పుడూ అమలు చేస్తారోఅని రాష్ట్ర ప్రజానీకం వేయికళ్లతో ఎదురు చూస్తుంది. 2024 ఎన్నికల సందర్భంలో మేనిఫెస్టోలో భాగమైన సూపర్ సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదు. ఎన్నికల్లో అప్పద్దపు హామీలు ఇచ్చి ఎన్నికలో గెలిచారనీ కొంతమంది వైసిపి పార్టీ అభిమానులు అంటున్నారు. ప్రభుత్వం ఏర్పడి వందరోజుల అయినా ఏ ఒక్క హామీ నేరవేర్చలేదనారు. పిల్లలకు తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది స్కూల్‌కు వెళ్ళే పిల్లలు వుంటే అందరికీ ఒక్కొక్కరికి 18000 చొప్పున ఇస్తామన్నారు, రైతులకు పెట్టుబడి సాయం 20,000 వేలకు పెంచి అందిస్తామన్నారు.

మిగతా 2లో

# ఐదేళ్లలో వైసీపీ మాటలకే పరిమితం అయ్యింది..!


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీవీ

- టీడీపీ ప్రభుత్వం చేసి చూపిస్తుంది..
- జలజీవన్ ద్వారా నీళ్లు 15 గ్రామాలకు సరఫరా అవుతున్నాయి..
- నియోజకవర్గంలోని చుట్టూ ప్రక్కల గ్రామాలకు ఏప్రిల్ కల్లా త్రాగునీరు అందిస్తాం..
- రూ.19.50కోట్లుతో జలజీవన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి

2లో

సూర్య

బుధవారం | 18 సెప్టెంబరు 2024

## స్వచ్ఛతా హి సేవలో భాగస్వాములు కావాలి

(మొదటి పేజి తరువాయి)



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, తదితరులు

తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులచే స్వచ్ఛతా హి ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమవంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఇక్కడ చెత్త వేయరాదన్న భావన అందరిలో కలిగేలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకుని రావాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు, దుకాణాలు, రోడ్లపై చెత్త వేయడం, ఇళ్ళలోని చెత్తను శుభ్రపరిచి కాలువల్లో వేయడం మానుకోవాలని ఆమె తెలిపారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్పు చేసేందుకు ప్రజలు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

## సుగంధ ద్రవ్యాలతో 63అడుగుల మట్టి గణపయ్య నిమజ్జనం

(మొదటి పేజి తరువాయి)

కోసం శ్రీలక్ష్మినరసింహ స్వామి వినాయక బృందం ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఏర్పాటు చేస్తుండటం శుభసూచికమన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొలువుతీర్చిన ప్రదేశంలోనే నిమజ్జనం చేయడం ఎంతో విశేషమన్నారు. తెలుగు సంప్రదాయం ఉట్టి పడేలా చిన్నారులు చేసిన కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ నిమజ్జనానికి తిలకించేందుకు జిల్లా నలుమలూల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో నగరానికి చెందిన సురేష్ బాబు వినాయకుడి లడ్డును రూ.2లక్షలకు దక్కించుకున్నారు.

### ఉమ్మడి ప్రభుత్వం వందరోజుల పాలనలో ప్రజలకు చేసిందేమిటి..?

(మొదటి పేజి తరువాయి)


18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1800 , మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, యువకులకు నిరుద్యోగ భృతి, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కలిపిస్తామన్న భరోసా ఏమైందని యువత అంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి తీసుక వచ్చిన జగనన్న భూ హక్కు, రీ సర్వే పై తప్పుడు ప్రచారం చేసి రైతులను భయభ్రాంతులకు గురి చేసి వారి సానుభూతి తో ఓట్లు గడించిందని వైసిపి సానుపరులనుండి వినిపిస్తున్నా మాట. నేడు జగనన్న భూహక్కు, రీ సర్వే స్థానంలో నూతనంగా ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ పేరుతో జీవో తీసుకువచ్చి ఈ రాష్ట్ర ప్రజలను అధికారులను రైతులను అయోమయంలో నెట్టినటేనా దీనిపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై వుందన్నది అక్షర సత్యం .ఎన్నికలో ప్రజలకిచ్చిన హామీలను ఈ ఉమ్మడి ప్రభుత్వం వెంటనే అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని ఈ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** సచివాలయల సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బిసి కార్పోరేషను ఈడి,మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్ హెచ్చరించారు. మంగళవారం చాగలమర్రి పట్టణం లోని 2వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన వివధ రికార్డులను పరిశీలించారు.అనంతసిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాబులో ఉండాలన్నారు.పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమం లో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా,ఇన్‌చార్జ్ ఈఓతాహీర్‌హుసేన్ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పేరుతో ఒక మొక్క నాటాలి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః** ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని జాతీయ ఉపాధి హామి పథకం టెక్నికల్ ఇంజనీర్ మగ్బుల్ పేర్కొన్నారు. మంగళవారంనాడు గాజులపల్లె సమీపంలో రోడ్డు ఇరువైపుల మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామి పథకం కింద ఈరోజు ప్రతి



మొక్కలు నాటుతున్న దృశ్యం

గ్రామంలో ప్రతి వ్యక్తి తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని ప్రభుత్వం పిలుపునిచ్చిందని ఈ సందర్భంగా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. మానవ మనుగడ కొనసాగించాలంటే స్వచ్ఛమైన గాలిని తీసుకోవడం కోసం మొక్కలు నాటి సంరక్షించుకోవాలని పర్యావరణాన్ని సంరక్షించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో వైసీపీ మాటలకే పరిమితం అయ్యింది..!



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదుఏళ్లలో మాటలకే పరిమితం అయ్యిందని, మేము చేసిన శంకుస్థాపన పనులు రద్దు చేసిన ఘనత వైకాపాకే దక్కిందని ఈరోజు వైసీపీ చేసిన పనులు రద్దు చేయకుండా కూటమి ప్రభుత్వం అవే పనులకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసి జలజీవన్ పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర జలజీవన్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి పరిశీలించారు. అనంతరం రూ.19.50 కోట్లతో ప్రారంభించిన జలజీవన్ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ జలజీవన్ నీళ్లు 15గ్రామాలకు సరఫరా అవుతున్నాయని అన్నారు.మండలంలో గాజులదిన్నె,పిల్లిగుండ్ల, నెరుడుప్పుల, ఓంటేదిన్నే, వీరంపల్లి, బొదెపాడు, కున్నూరు పుట్టి పాశం,వేముగోడు, పెద్దనెలుటూర్, చిన్ననెలుటూర్,కులుమాల,రాళ్లదొడ్డి,కడిమెట్ల,ఎర్రకోట, ఎమ్మిగనూరు, గ్రామాలకు త్రాగునీరు ఏప్రిల్ నెల కల్లా అందిస్తామని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం గోనెగండ్ల మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు 19.50 కోట్ల రూపాయలతో జల జీవన్ పనులు చేపట్టామని, ప్రభుత్వం ఆధికారం రాగనే అవ్వ, తాతలకు, వృద్ధులకు, వితంతువుల కు,4వేల రూపాయల పింఛన్ చేసీన ఘనత చంద్రబాబుకే దక్కింది అని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డికి పూలమాల, శాలువాతో కాంట్రాక్టు వేణు, వెంకట్రామిరెడ్డిలు సన్మానం చేశారు.అనంతరం విజయవాడ వరద బాధితులకు గోనెగండ్ల 11వార్డు మెంబర్ అక్బర్‌వలి 5000/-రూపాయాలు, టిడిపి మైనారిటీ యవ నాయకులు 5000/-రూపాయాలు,చిన్న నెలటూర్ నాగన్న 10000/-, అగ్రహారం శిభూషణం రెడ్డి 10000/-రూపాయాలు, గాజుల దిన్నె గ్రామ కమిటీ 5000/-రూ.ఓంటేదిన్నె టీడీపీ గ్రామకమిటీ 5000/రూపాయలు, సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, తిరుపతయ్య, గాజుల దిన్నె హనుమంతు, బేతాళ బడేసా,కృష్ణమ్మ నాయుడు,రంగస్వామి నాయుడు,గంజల్ల రంగారెడ్డి,పెద్ద లక్ష్మన్న ఊట్ల రంగస్వామి, డీలర్ పక్రుర్ ద్దీన్, విలేకరి గౌస్, రాముపురం రఫీక్, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ నరసప్ప,ఎర్రబాడు శ్రీనివాసులు, నూర్ అహ్మద్,గౌండ రహుమ్ తుల్లా, అడ్వకేట్ లు చంద్ర శేఖర్, వెంకటేష్,ఎన్ వి రామాంజనేయులు,ఎన్ వి బాబు నాయుడు, అలువాల సర్పంచ్ డాక్టర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

(మొదటి పేజి తరువాయి)

నిర్వహిస్తామన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. వన సంరక్షణ మన సంరక్షణగా భావించి చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ వాతావరణం కలుషితం కాకుండా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వతేదీ వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిస్తూ పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నగరంలో ఒకేరోజు దాదాపుగా 70వేల మొక్కలను కూడా నాటి ఆక్సిజన్ ఉత్పత్తిలో 32వర్యాంకులో ఉన్నామన్నారు. నగరాన్ని మంచి సుందర నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

మున్సిపల్ వాహనాల్లో మాత్రమే వేయాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, పేపర్ల వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. వాటి వినియోగాన్ని పూర్తిగా తగ్గిద్దామన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. నగర పాలక ఎంహెచ్‌వో విశ్వేశ్వరరెడ్డి, ఎంఈలు షాకీర్, శేషసాయి, శానిటేషన్ సూపర్‌వైజర్, డీఈఈ నాగరాజు, ఏఈ దినేష్, డీఎస్‌డీవో భూపతిరావు, డీపీవో నాగరాజునాయుడు, డీఆర్‌ఏడీ పీడీ సలీం బాష, పారిశుధ్య కార్మికులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌ః** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ (ఎ.డి.హెచ్.ఒ) గోవింద నాయక్, ఎంపిపి అమర్నాథ రెడ్డి, జెడ్‌పిటిసి శకుంతలా రెడ్డీలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడు వెలుగు ఆఫీసు ఆవరణం నందు మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ ఎ.డి.హెచ్.ఒ గోవింద నాయక్,ఎంపిపి అమర్నాథ రెడ్డి, జెడ్‌పిటిసి శకుంతలా రెడ్డి, ఇంచార్జి ఎంపిడివొ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా ర్యాలీని ఎంపిపి, జెడ్‌పిటి సిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అతిసార ,మలేరియా వ్యాధుల నివారణకు ముఖ్యంగా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని పారిశుధ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. తమ ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్



డి.హెచ్.ఒ గోవింద నాయక్, ఎంపిపి అమర్నాథ రెడ్డి, జెడ్‌పిటిసి శకుంతలా రెడ్డి, ఇంచార్జి ఎంపిడివొ శ్రీనివాసులు , పంచాయితీ కార్యదర్శి నాగార్జున, దొర్నిపాడు సర్పంచ్ మంటి సానిక దేవమణి, వెలుగు ఎపిఎం బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## పరిశుభ్రతను పాటించండి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః** ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నంద్యాల జిల్లా డిప్యూటీ డి.ఈ.వొ వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారంనాడు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని పాఠశాలల ఆవరణంలో పట్టణంలోని పలు వీధుల్లో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించి పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారినాగరాజు,విద్యాశాఖఅధికారి స్వరూప, పాల్గొన్నారు.

# నందవరంను నందనవనంగా మార్చేద్దాం..

★ స్వచ్ఛ సంకల్పం ప్రతి ఒక్కరిలో రావాలి
★ టిడిపి మండల నాయకులు గురురాజ దేశాయి


స్వచ్ఛతపై ర్యాలి చేపడుతున్న దృశ్యం

**నందవరం, మేజర్‌న్యూస్ :** నందవరం గ్రామాన్ని నందనవనంగా మార్చుకుందాం.. స్వచ సంకల్పం ప్రతి ఒక్కరి బాద్యతగా తీసుకుంటే అది సాద్యమయ్యే పనిగా గుర్తించి ముందుకు పోదాం అని నందవరం మండల టిడిపి నాయకులు గురురాజ దేశాయి సూచించారు. మండల కేంద్రం నందవరంలో స్వచ్ఛాతహి సేవ 2024 కార్యక్రమంలో బాగంగా మంగళవారం సర్పంచ్ సావిత్రమ్మ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి స్వచ్ఛతపై అవగాహన ఉంటేనే రాబోయే తరాల జీవరాసులకు ఎంతో మేలు చెయ్యడానికి ఉపయోగం ఉంటుందన్నారు, వివిద పాఠశాలల విద్యార్థిని , విద్యార్థులతో కలిసి ఇంటి ముందు మొక్కలు పెంచడం , పరిశరాల పరిశుభ్రత అంశాలతో చర్చించారు..స్వచ్ఛతపై అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ రామన్నగౌడు, లక్ష్మినారాయణ, పాండు, శివ, దానియేలు, ఉపాద్యాయులు, దేశాయి యూత్ సభ్యులు, విద్యాకమిటి కన్వినర్ శివలు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినాన ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు చేస్తున్న బోడా రవికుమార్

**దేవనకొండ మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి మండల కన్వీనర్ బోడా రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం దేవనకొండ టర్నింగ్ నందు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ దేశ ప్రజల కోసం స్వార్థం లేకుండా నిస్వార్థంగా ఉంటూ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి పాలన సాగిస్తున్నారని ఆనయ పాలనలో ప్రజలు కూడ సంతోషంగా ఉన్నారని కాబట్టి ఆయన సేవలు మనకు ఇలాగే కొనసాగేలా ఉండేందుకు ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని దే వున్ని ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీలకు, బాలింతలకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి తాలుకా కన్వీనర్ వెంకటరాముడు,రాజగోపాల్ గౌడ్,ఆకుల వీరేశ్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షతపై ఫిర్యాదు..
## కేసు నమోదు

**నందవరం, మేజర్‌న్యూస్ :** టి హోటల్ దగ్గర టికోట్టు యజమాని కులవివక్షత చూపారని.. కులం పేరుతో దూషించినట్టు పిర్యాదు మేరకు నందవరం ఎస్ఐ వి. శ్రీనివాసులు కేసు నమోదు చేసుకున్నారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బస్టాండు సమీపంలో ఉన్న నేసే చిదిగే వినోద్‌కుమార్ హోటల్ కు వెల్లిన బండారి తిప్పరాజు ఈ నెల 12వ తేదిన తిప్పరాజు, తనయుడిఇస్సాక్ తో కలిసి వినోద్ టీ స్టాల్‌కు టీ తాగడానికి వెళ్లారన్నారు. అందరికి గాజుగ్లాసులో టి అందించి వారికి పేపర్ కప్పులో టీ ఇవ్వడంతో వారు ప్రశ్నించగా కులం తక్కువ వారికి టీ ఇవ్వడం ఎక్కవ ది ఇస్తే దానిలో టీతాగమనడం కాక కులం పేరుతో దూషించి అంటరానితనం అంటగట్టారని పిర్యాదు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగిందని విలేఖర్లకు వెల్లడించారు.

## మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్సై

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఎవరైనా మద్యం విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని బండిఆత్మకూరు ఎస్ఐ జగన్ మోహన్ హెచ్చరించారు. బండిఆత్మకూరు మండలం జీసీ పాలెం గ్రామంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో మంగళవారం సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గ్రామానికి చెందిన వీరారెడ్డి వద్ద 20 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. మద్యం విక్రయించేవారి సమాచారం అందించాలని ఎస్సై జగన్మోహన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ


ఎరువులను పరిశీలిస్తున్న ఎఓ నిరంజన్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని వివిధ ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారి నిరంజన్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల శాంపిల్స్ తీసి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్, ఎరువుల నిల్వలు పరిశీలించారు. రైతు సేవా కేంద్రంలో యూరియ ఉండటం జరిగిందని, కావాల్సిన రైతులు తీసుకోవచ్చునన్నారు. డిఏపి, నత్రజని, బాస్పరం, పోషకాలు ప్రతి కాంప్లెక్స్ ఎరువులు, శనగ పంటకు కావాల్సిన 2020, 013, 1435, తదితర ఎరువులు కొనుగోలు చేసి శనగ, జొన్న పంటలకు రైతులు వాడుకోవచ్చునన్నారు. ఎక్కువ ధరలకు విక్రయించకుండా సరసమైన ధరలకే రైతులకు అందించేలా చూడాలని షాపుల యజమానులకు ఎఓ నిరంజన్ సూచించారు.

### విజయవాడ వరద బాధితుల సహాయార్థం
## సిఎంఆర్ఎఫ్‌కు పాణ్యం నియోజకవర్గం విరాళం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎంఆర్ ఎఫ్ కు పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని కలిసి విరాళాలు సేకరించి అందజేయడం జరిగింది. పాణ్యం నియోజకవర్గంలోని విరాళం అందించిన గ్రామాలు...కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామనాయకులు ఆధ్వర్యంలో రూ. 1,55,555 నగదు. రెమడూరు గ్రామ నాయకుల ఆధ్వర్యం లో రూ. 10,016వేలు నగదు.కల్లూరు అర్బన్ నాయకులు కురువ ధనుంజయ రూ. 15,016వేలు చెక్కు.పర్ల గ్రామం నాయకుల ఆధ్వర్యంలో రూ. 2,51,116లక్షలు నగదు.నెరవాడ గ్రామం నాయకుల ఆధ్వర్యంలో రూ. 28,000వేలు నగదు.చెట్లమల్లాపుర%శీ% గ్రామనాయకులు రూ. 50,000వేలు నగదు.పుసులూరు గ్రామం కృష్ణ రూ. 29,500వేలు లు నగదు.కె.మార్కాపురం గ్రామం నుండి మండల అధ్యక్షుడు డి. రామాంజనేయులు రూ. 60,660వేలు నగదు.కల్లూరు అర్బన్,34వ వార్డ్ పియూ మాదన్న రూ. 25,000వేలు,28వ వార్డ్ దుపాడు గ్రామం నుండి రూ. 20,100వేలు నగదు.సల్కాపురం గ్రామం సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి రూ. 1,10,116లక్షలు నగదు.యాపర్లపాడు గ్రామం నుండి రూ. 20,000వేలు నగదు. ఓర్వకల్లు మండలం,శకునాల గ్రామ నాయకులు రూ. 20,000వేలు నగదు. ఓర్వకల్లు మండలం,లోద్ధిపల్లె గ్రామం రూ. 20,000వేలు నగదు.ఓర్వకల్లు మండలం,ఉయ్యాలవాడ గ్రామం నుండి డి.రమణ రెడ్డి రూ. 10,000వేలు నగదు అందజేయడం జరిగింది.

# క్రైం స్పాట్

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### వాగులో లభ్యమైన మృతదేహం



**పాములపాడు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామానికి చెందిన గుండు సిద్దయ్య( 32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన జరిగింది మంగళవారం మండలంలోని వాడాల గ్రామ సమీపంలోని కేసి కెనాల్ అనుసంధానమైన కొర్రపోలు వాగులో మృతదేహం లభ్యమైంది పోలీసులు వివరాల మేరకు ఈనెల 14న మృతుడు సిద్దయ్య తన మిత్రులతో కలిసి వెళ్లాడని అప్పటినుంచి ఇంటికి రాకపోవడంతో బంధువులు ఇండ్లకు అందించారు ఆచూకీ తెలియకపోవడంతో ఈనెల 16న స్థానిక పోలీస్ స్టేషన్ లో అదృశ్యం కేసు నమోదు చేశారు కాగా అనుమానంతో కేసి కెనాల్ కాల్వ వెంట కుటుంబ సభ్యులు బంధువులు గాలింపుచేపట్టగా వాడాల గ్రామ సమీపంలోని కేసీ కాల్వ వెంట గాలింపు చేపట్టగా వాడాల గ్రామ సమీపంలోని వాగులో శవం లభ్యమయింది విషయం తెలుసుకున్న ఎస్ఐ సురేష్ బాబు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు మృతుడికి భార్య శివమ్మ ఇద్దరు పిల్లలు ఉన్నారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు హత్య ఆత్మహత్య అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ ప్రాంతంలో ట్రాఫిక్ సీఐ మల్లిఖార్జున గుప్తా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న అస్లాం బాషను అదుపులోకి తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా అధిక మోతాదులో మద్యం సేవించినట్లు నిర్ధారణ కాగా కేసు నమోదు చేశారు. మంగళవారం అస్లాం బాషను కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాంభూపాల్‌రెడ్డి పదిరోజులు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ మల్లిఖార్జున గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మల్లిఖార్జున గుప్తా మాట్లాడుతూ అతిగా మద్యం సేవించి వాహనాలు నడిపినా, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కర్ణాటక మద్యం పట్టివేత


కర్ణాటక మద్యంతో పోలీసులు

**కోసిగి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అగసనూరు గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు యస్ఐ చంద్రమోహన్ తెలిపారు. సిఐ ఆదేశాల మేరకు అనుమేష్, గోవిందుడు అనే ఇద్దరు 16బాక్సులు ఒసి 90ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో 1536 90ఎంఎల్ కర్ణాటక మద్యంను స్వాదీనం చేసుకొని అనుమేష్, గోవిందుడు అనే ఇద్దరిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఏయస్ఐలు, కానిస్టేబుళ్ళు తిప్పన్న పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ మహిళా రైతు మృతి


మృతి చెందిన మహిళా రైతు సువర్ణ (ఫైల్ ఫోటో)

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల ఫరిదిలోని గుండ్లకొండ గ్రామానికి చెందిన బజుగు సువర్ణ (52) అనే మహిళా రైతు చికిత్స నుండి కోలుకోలేక మంగళవారం మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు మహిళా రైతు సువర్ణ గ్రామంలోని 8ఎకరాల పొలాన్ని తన భర్త సుంకన్నతో కలిసి సాగు చేస్తున్నారని ఇందులో బాగంగానే ఈ యేడాది కూడ 8 ఎకరాల పొలాన్న సాగు చేశారు.అయితే అయితే వర్షాలు సరైన సమయంలో రానందున పంటలు దిగుబడి దెబ్బదిందని కాబట్టి పంటలకు పెట్టిన పెట్టలు కూడా రావన్న ఆంధోళనతో ఈ నెల 11వ తేదీ బుదవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిచిత్తం కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్సను అందించారు.కానీ చికిత్స నిమిత్తం కోలుకోలేక మంగళవారం మృతి చెందడం జరిగిందన్నారు.మృతురాలికి ఐదుగురు కూతుర్లు కాగా అందరికీ పెళ్లిల్లు చేసి అప్పులు కావడంతో పాటు పంటలు కూడ సహకరించకపోవడంతో మానసిక వేధనకు గుర్తై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

## తక్కువ ధరకే భోజనం




**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు మార్కెట్‌యార్డుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రైతులకు ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో తక్కువ ధరకే భోజనం అందించనున్నట్లు వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యదర్శి గోవిందు తెలిపారు. ఇస్కాన్ సంస్థ సహకారంతో రూ. 15లకే రైతులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నాణ్యతతో మధ్యాహ్నభోజనం తయారు చేయాలి


వంటలు చేస్తున్న ఎంఈవో రామవెంకటేశ్వరగౌడ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో తయారు చేయాలని మండల విద్యాశాఖ అధికారి రామవెంకటేశ్వరగౌడ్ తెలిపారు. మంగళవారం కేజీబీవీ, ఏపీటీడబ్ల్యూర్ పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారు చేసే నిర్వాహకులకు శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈవో ప్రభుత్వ మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా తయారు చేయాలన్నదిపై అవగాహన కల్పించారు. రెండురోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంట నిర్వాహకులు, శిక్షణ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## చేతులను శుభ్రంగా కడుక్కోవాలి


మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు భోజనం చేసే ముందు తప్పు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కె.మార్కాపురం మండల పరిషత్‌ప్రాథమిక పాఠశాలలో ఆల్బండజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కావునా నులిపురుగుల నివారణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా కళాశాల హిందీ అధ్యాపకులు షేక్‌సలీంబాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ భాష మన జాతీయ భాష అన్నారు. హిందీ భాష నేర్చుకోవడం మూలంగా దేశమంతా తిరగవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హేమంత్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సాంకేతిక సదస్సులో శాంతిరాం విద్యార్థిని ప్రతిభ


ఎస్సే రైటింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పాణ్యం మండలంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎస్సే రైటింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ కర్నూలులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ జాతీయ సాంకేతిక సదస్సులో శాంతిరాం ఈసీఈ విభాగానికి చెందిన సాయి వైష్ణవి ద్వితీయ బహుమతి పొందినట్లు తెలిపారు. విద్యార్థిని ప్రదర్శించిన డ్రైవింగ్ సొల్యూషన్స్ యూసింగ్ ఏఐ అనే పత్రానికి ద్వితీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల ఎండి శివరాం, హెచ్ఓడి డాక్టర్ మల్లికార్జునరావు, కో ఆర్డినేటర్ శంకర్‌నాథ్‌లు అభినందించారు.

### పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే

## పట్టణ శుభ్రత ముఖ్యం : ఎమ్మెల్యే



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్:** పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే పరిసరాలతోపాటు పట్టణ శుభ్రతగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘం స్వచ్ఛహీ సేవా కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం నుండి జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆదోని నియోజకవర్గ ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వాడడం తగ్గిస్తే కాలుష్యాన్ని అరికట్టవచ్చన్నారు. రాబోవు రోజుల్లో ఆదోనిని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్,ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్ అనుపమ, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా మహిళలు పాల్గొన్నారు.

### పొదుపు సంఘాల ద్వారా

## రూ. 19,57,950 విరాళం


ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే బుడ్డాకు విరాళం చెక్కును అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు నియోజకవర్గంలోని పొదుపు సంఘాల ద్వారా రూ. 19,57,950 విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి అందించడం జరిగిందని పిడి శ్రీధర్ రెడ్డి, ఏపి పుల్లయ్యలు తెలిపారు. మంగళవారం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి విరాళం చెక్కును అందించడంతో పొదుపు సంఘాల మహిళలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాల అధికారులు మాట్లాడుతూ ఆత్మకూరు పొదుపు మహిళల నుంచి రూ. 3,49,855, బండి ఆత్మకూరు నుంచి 5,20,000, మహానంది నుంచి 3,45,545, శ్రీశైలం నుంచి 2,31,500, వెలుగోడు నుంచి రూ. 5,11,050 రూపాయాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు విజయవాడ బాధితులను ఆదుకునేందుకు పెద్దమొత్తంలో విరాళాలను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంలు, సిసిలు, ఓబిలు, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

### భారత ప్రధానమంత్రి మోదీ

## జన్మదిన వేడుకలు



రక్తదానం చేసిన వారికి పండ్లరసం అందజేస్తున్న కశెట్టి చంద్రశేఖర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి మోదీ జన్మదినం పురస్కరించుకుని రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ ఆదేశం మేరకు నంద్యాల జిల్లా ఇన్‌చార్జి రమేష్‌నాయుడు, జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ కమిటీ నిర్వహణలో విజయ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా లింగారెడ్డి హాజరయ్యారు. సీనియర్ సభ్యులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, పట్టణ అధ్యక్షుడు కశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రమేష్‌బాబు, గాండ్ల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి చల్లా మధు, కార్యదర్శి శివసాయి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి, కేశవరెడ్డి విద్యాసంస్థల అధ్యాపకులు రక్తదానం చేశారు. వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## దేశాన్ని అగ్రభాగాన తీసుకెళ్లేందుకు ప్రధాని కృషి : ఎమ్మెల్యే


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** దేశాన్ని అగ్ర భాగాన తీసుకెళ్లేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నా దని ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారధి పేర్కొన్నారు. మంగళ వారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరిం చుకొని పాండురంగ స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. అనంతరం 75మంది రక్తదానం చేసిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, విట్టా రమేష్, రమాకాంత్, మాలేకర్ శ్రీనివాసులు, జిందే సాయి కుమార్, నాగరాజు గౌడ్, అబ్బాస్,ఆలీ పాల్గొన్నారు.

### జీఎన్ఎం అడ్మిషన్ నోటిఫికేషన్

## విడుదల

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జీఎన్ఎం అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ కోర్సులో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 23వతేదీ వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు ఉంటుందన్నారు. 25న దరఖాస్తుల సమర్పణకు ఆఖరు తేదీ అన్నారు.

## మెరుగైన పారిశుద్ధ్యం కోసమే... స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

### - మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్



స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అన్ని కాలనీల్లో మెరుగైన పారిశుద్ధ్యాన్ని పాటించేందుకే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయని మున్సిపల్ కమీషనర హరిప్రసాద్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది, కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో మెరుగైన పారిశుద్ధ్యం పనులను చేపట్టి స్వచ్ఛ కాలనీలుగా మార్చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రతి కాలనీలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టి మెరుగైన పారిశుద్ధ్యం పనులతో స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. పట్టణంలోని ప్రతి కాలనీని స్వచ్ఛతగా రూపుదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి మున్సిపల్ వారికి సహకరించాలని కోరారు. పట్టణంలోని ప్రతి ఒక్కరు స్వచ్ఛతా కార్యక్రమంలో భాగస్వాములై పట్టణాన్ని స్వచ్ఛతగా సుందరంగా మార్చుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని , మన పట్టణం, మన వీధి స్వచ్ఛతా ప్రతి ఒక్కరి నినాదం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎంఎ రఫీక్, ఎన్విరాన్మెంటల్ ఏఈ ఓబులేసు, మేనేజర్ చాంద్‌బాష, రాంప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలి

## – నులి పురుగుల దినోత్సవంలో కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజోల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. రాని విద్యార్థులకు ఈనెల 25వ తేదీన ఖచ్చితంగా నులిపురుగుల



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి



ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థినులకు వేస్తున్న కలెక్టర్ రాజకుమారి

నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల హెచ్‌ఎంలను ఆదేశించారు. నులిపురుగుల వల్ల జీర్ణాశయంలో కలిగే అనారోగ్య సమస్యలు, ఆడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి అలవాట్లపై విద్యార్థులకు నేర్పించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్రీయ బాలస్వాస్థ జిల్లా ప్రోగ్రాం అధికారి కాంతారావు నాయక్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, డిప్యూటీ డీఈఓ బ్రహ్మం, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిని రమ్యకృష్ణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి పాల్గొన్నారు.

# అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏ ఓ స్వాతి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** దుకాణాలలో ఎరువులు అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. మంగళవారం సంత జుటూరు గ్రామంలో తిరుమల ఫర్టిలైజర్స్ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ దుర్గాభవాని ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎరువులు కొనుగోలు చేసిన రైతులు కచ్చితంగా బిల్లు తీసుకోని, పంట పూర్తిగా వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం సంత జుటూరు రైతు సేవా కేంద్రంలో ఈ పంట ఈ కేవైసీ తనిఖీ చేశారు.

# గ్రామాలలో పరిశుభ్రతతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం

## డిపిఓ నాగరాజు నాయుడు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పరిశుభ్రతతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని డిపిఓ నాగరాజు నాయుడు అన్నారు. ప్రధానమంత్రి ఉన్నతాధికారుల పిలుపుమేరకు స్వచ్ఛత హిసేవ కార్యక్రమం బుధవారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపిఓ నాగరాజు నాయుడు ఎంపీపీ తిప్పన్న లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలు పరిసర ప్రాంతాలు రోడ్లు కాలువలు శుభ్రం చేయడం జరుగుతుందని ఇందులో ప్రజలకు కూడా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు అనంతరం పరిసర ప్రాంతాలని శుభ్రంచేశారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నన్నూరు గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య పంచాయతి సెక్రటరీ టిడిపి నాయకులు విజయుడు, సర్కార్ తదితరులుపాల్గొన్నారు. ఓర్వకల్లులో ఈవో ఆర్డి సుబ్బరాయుడు, హుసేనాపురం ఉప్పలపాడు ఉయ్యాలవాడ లొద్దిపల్లి పూడిచెర్ల కేతవరం కన్నమడకల గుట్టపాడు మీది వేముల కొమరోలు పాలకొల్లు గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలునిర్వహించారు.

# గ్రామాల పరిశుభ్రతకు ప్రజల సహకారం




**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :-** గ్రామాలలో పరిశుభ్రత పాటించేలా ప్రజల సహకారం ఎంతైనా అవసరమని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రహమాన్,తహసిల్దార్ ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో వాసుదేవ గుప్త, టిడిపి మండలాధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కేబీజీబి, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మండలవ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ పరిశుభ్రత కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామాలలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా పరిశుభ్రం చేస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రజల నుండి సహకారాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు యశోద మోహన్ రెడ్డి, కేబిజిబి ప్రిన్సిపాల్ ద్రాక్షాయని, హెల్త్ సిబ్బంది మాధవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండానే స్వచ్ఛతహి కార్యక్రమాలు**

స్వచ్ఛతాహి కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత హి కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఈ స్వచ్ఛతాహి కార్యక్రమానికి ఆహ్వానం లేకపోవడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచులు ,ఎంపిటిసి సభ్యులు ఈ స్వచ్ఛత ఈ కార్యక్రమానికి పిలవకుండా అధికారులు కేవలం విద్యార్థులలోనే ర్యాలీలు నిర్వహించి స్వచ్ఛతహి కార్యక్రమాలను నిర్వహించారని ఆరోపిస్తున్నారు.ప్రజా ప్రతినిధులు పట్ల బాధ్యతాయుతంగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలు ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులతో ప్రజాప్రతినిధులతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులతో కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా కేవలం పాఠశాల విద్యార్థుల తో ర్యాలీలో నిర్వహించి స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు అధికారులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

# వికలాంగులకు ట్రై సైకిల్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విరుపాక్షి



ట్రై సైకిల్ లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**చిప్పగిరి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరిలో ఎంపిడిఓ కార్యాలయం నందు వికలాంగులకు ట్రై సైకిల్ లను ఎమ్మెల్యే విరుపాక్షి చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సేవా భారత్ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు ట్రై సైకిల్ లను ఎమ్మెల్యే విరుపాక్షి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలుచాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం లేదని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిపి హేమలత, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు



ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేస్తున్న బిజెపి నాయకులు

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** భారతదేశ ప్రదాన మంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు మండల జేంద్రమైన హాలహర్విలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం హాలహర్వి లో బిజెపి నాయకులు బసవరాజు ఆద్వర్యంలో టీడీపీ నాయకులు సుధాకర్ ,పాల్ రెడ్డి ,కిషోర్,సర్పంచ్ గాదిలింగ, తిప్పస్వామి లు కేక్ కట్ చేసి సంభరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ లో భాగంగా దేశం లో ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ పాటించాలని అన్నారు. అందులో భాగంగా ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి సంభరాలు చేసుకున్నారు.

# ఔషధ దుష్పరిణామాలు రోగులకు తెలియజేయాలి




**పాణ్యం, మేజర్ న్యూస్:** ఔషధ దుష్పరిణామాలు రోగులకు తెలియజేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఫార్మసిస్టు డాక్టర్ గోపీనాథ్ అన్నారు. నాలుగవ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు మంగళవారం శాంతిరాం ఫార్మసీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఔషధ దుష్పరిణామాలను కచ్చితంగా అంచనా వేసి వాటి సమాచారాన్ని రోగుల భద్రత కొరకు నమోదు చేయాలన్నారు. బిల్డింగ్ ఎడిఆర్ రిపోర్ట్ కల్చర్ ఫర్ పేషంట్ సేఫ్టీ అనే అంశంపై కళాశాల ఫార్మా డి విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గత నాలుగు సంవత్సరాలుగా ఔషధ భద్రత వాటి వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తుందన్నారు. అలాగే విద్యార్థులు దీనిపై చొరవ చూపాలని కోరారు. ఫార్మా డి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫార్మా డి హెచ్ ఓ డి యుగంధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని బైరెడ్డి కాలనీలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న అన్నారు. మంగళవారం పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడుతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి వంట రూమ్ ఏర్పాటు చేయాలని పగలు వచ్చిన పాఠశాల భవనాలకు మరమ్మత్తులు చేపట్టాలని ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యార్థులకు బోరు వసతి ఏర్పాటు లేదని వీటన్నిటిపై ఉన్నతాధికారుల స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మండల నాయకులు ఎస్ మధుసూదన్ మాసూం భాష తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వరద బాధితుల సహాయార్థం నిత్యావసర వస్తువులు విజయవాడకు తరలింపు

- ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేత
- సమాజంలో విలేఖరుల పాత్ర చాలా గొప్పది..ఎమ్మెల్యే బీవీ
- జెండా ఊపి వాహనాన్ని విజయవాడకు తరలించిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా ఉండే విలేఖరులు సమాజంలో ముఖ్య పాత్ర నిర్వహిస్తూ ఇలా ప్రజలకు సేవచేయడంలో ముందు ఉంటారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డిఅన్నారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు సహయం కోసం నిత్య అవసర వస్తువులను తరలించారు.డీసీఎం వాహనంలో నిత్యావసర సరుకులు తీసుకెళ్లే వాహనాన్ని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డి జండా ఊపి వాహనాన్ని కదిలించారు. వరద బాధితుల కోసం నిల్వ ఉంచిన తురేగల్ మక్బుల్ ఫంక్షన్ హాల్లో సందర్శించి నిత్య అవసర సరుకులు 25 క్వింటాల బియ్యం మరియు 18 వేల గుడ్డే బిస్కేట్స్ పాకెట్స్,20 వేల వాటర్ పాకెట్స్ 50 వాటర్ బట్టిల్స్ లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్ష ప్రభావం వలన విజయవాడ కాకినాడ తదితర ప్రాంతాల్లో ఇళ్లల్లో వరద నీరు చేరి ప్రజలు అష్ట కష్టాలు పాలయ్యారని మా కూటమి ప్రభుత్వం అక్కడి ప్రజల జన జీవనాన్ని సరి చేస్తున్నారని, అలాగే వరద బాధితుల కోసం ఇంత మొత్తంలో నిత్య అవసర


జెండా ఊపి వాహనాన్ని తరలిస్తున్న ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి

సరుకులు పంపించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షుడు షబ్బీర్, గౌరవ అధ్యక్షుడు దేవేంద్ర మూర్తి, విలేఖరులు ఇలియస్, మురళి మునీర్ మోష సోషల్ వర్కర్స్ అన్వర్ ,గ్రందేగిరి,విద్యార్థి సంఘం నాయకులు షాహీద్,రఘు మహబుబ్,సీనియర్ జూనియర్ విలేఖర్లు టీడీపీ నాయకులు బందే నవాజ్ గట్టు అల్తాఫ్ కేయండి ఫరూక్,అల్తాఫ్, ఏ ఎస్సై రిటైర్డ్ సుల్తాన్, సాహెల్ ఫరూక్ సమిఉల్లా, బడేసా,షేక్షా షారుక్,షేక్షవలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి లక్ష్య సాధన కోసం కష్టపడాలి


రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి సన్మానిస్తున్న అధ్యాపకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని దానికోసం నిరంతరం కష్టపడాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైనరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల కోసం నిరంతరం శ్రమిస్తుంటారని పిల్లలు వాడి తల్లిదండ్రులు ఆశలను వమ్ము చేయకుండా ఉన్నత స్థాయికి చేరుకునేలా చదువుకోవాలన్నారు. తాను కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థిని అని కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శివరామయ్య మాట్లాడుతూ విద్యార్థులుకళాశాలలో ఉన్న వసతులను, అధ్యాపకులను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదవాలని కళాశాలలో జరిగే అన్ని కార్యక్రమాలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డిని అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగమస్తాన్,రాజు,జయచంద్రుడు,వెంకటసుబ్బయ్య,వెంకటేష్ కుమార్, స్వరూప, సంధ్యారాణి,కాశీవిశ్వనాథ్, హుస్సేనయ్యలు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు అండగా నిలుద్దాం..

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద భాదితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు పేర్కొన్నారు. వరద బాధితులకు సహాయార్ధన కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు లక్ష రూపాయల విలువ చేసి నిత్యవసర సరుకులతోపాటు ఇతర సామాగ్రిని ఆల్ ఫ్రెడ్ రాజుకు అందించారు. ఈ సందర్భంగా ఆల్ ఫ్రెడ్ రాజు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు మీ వంతు సహాయ సహకారాలు అందించమని ఆర్యవైశ్య సంఘ సభ్యులను కోరగా వెంటనే వారు మంచి మనసుతో స్పందించి ఒక్క రోజులోనే లక్ష రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను మల్లెల గ్రూప్స్ కు అందించడం సంతోషకారంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, నాగ్ కుమార్, సోషల్ వర్కర్


ఆల్ ఫ్రెడ్ రాజుకు సరుకులను అందిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

గిరి, రఘు, రంగస్వామి, మల్లెల గ్రూప్ సభ్యులు సామెల్, రవి, ముత్తు, అజిత్, సతీష్, హనుమంతు, పవన్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో మరియు తిమ్మనాయునిపేట గ్రామ పంచాయితీల యందు మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛతాహీ సేవ మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో మానవ హారం , ర్యాలీ మరియు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడివొ, తహశీల్దార్, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ఎపిఒ, సర్పంచ్లు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాఠశాలల హెడ్ మాస్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



మానవహారం ఏర్పడిన విద్యార్థులు


## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**– చిన్ననాటి స్నేహితులతో మాధుర్యం వెలకట్టలేనిది**



**ఆదోని,మేజర్ న్యూస్ :** చిన్ననాటి స్నేహితులతో మాధుర్యం వెలకట్ట లేనిదని పాఠశాల కరస్పాండెంట్, ఫాదర్ జార్జ్ డేవిడ్ పేర్కొన్నారు. మంగళవార ం 20ఏళ్ల తరువాత విడిపోయిన స్నేహితులు మళ్లీ కలు సుకోవడంతో మధురస్మృతులు, గేయాలు, పరిచయాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆనాటి స్నేహితులు కలవడంతో ముఖంపై చిరునవ్వుతో ఆపాయ్య తతో పలకరించుకున్నారు. పాతజ్ఞాపకాలను నేమరేసుకొని తమకు పెట్టిన అడ్డ పేర్లు గుర్తు చేసుకుంటూ, ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కేశవయ్య, మారెన్న, చిన్నప్ప, ప్రతాప్‌రెడ్డి, థామస్, శాంత, గ్రేస్, శామ్యూల్‌లను పూలమాలలు వేసి శాలువలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు.పూర్వ విద్యార్థులు నాగరాజు, రాజు, విష్ణు, యువరాజ్, హేమాద్రి, రాజేష్, విజయ్ పాల్గొన్నారు.

# డోన్ లో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..



**డోన్ మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మంగళవారం డోన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఆకలి తీర్చడం కోసం డోన్ పాతబస్టాండ్లో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు హేమసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో డోన్ పాత అన్నదాన కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంకు ముఖ్య అధిదిగా డోన్ డిఎస్పీ శ్రీనివాసులు విచ్చేసి కేకు కట్ చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమనికి అతిధులు గా టీడీపి రాష్ట్ర కార్యదర్శి కొట్రికె ఫణిరాజ్, డోన్ పట్టణ సి ఐ ఇంతియాజ్ , డోన్ రూరల్ సీ ఐ రాకేష్,డోన్ ఆర్టీఓ క్రాంతి కుమార్, డోన్ ఎస్ ఐలు శరత్ కుమార్ రెడ్డి, మమత ,భారత్ గ్యాస్ రాజా విజయ్ కుమార్, బొగ్గారపు నటరాజ్, బీజేపీ నాయకులు సందు రాజశేఖర్, ఆర్మీరామయ్య, కె.సిమద్దిలేటి, భరణి రమేష్, అవుకువెంకటేశ్వర్లు, నాగార్జున, మల్లికార్జున, ఆకులప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వర్లుపోలా,హరి నాయుడు, దామోదర్ నాయుడు,జనసేన నాయకులు నాగేంద్ర బాబు,మరియు బీజేపీ, టీడీపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురంలో గ్యాప్ పొలంబడి కార్యక్రమం



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామములో మంచి వ్యవసాయ పద్ధతులు (జి.ఏ.పి) లతో సాగు చేసిన కొర్ర పంట పై మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ మనుషుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్యాప్ పొలంబడి ద్వారా కొర్ర పంటలో తక్కువ పురుగు మందులు వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.శ్రీ రంగాపురం గ్రామములో సాగు చేసిన కొర్ర పంట దిగుబడిని నాణ్యతా ప్రమాణాల నిమిత్తము భూమేశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో పురుగుమందుల అవశేషాలు కనుక్కొని పంటకు మంచి ధరను కల్పించడం జరుగుతుందని తెలిపారు.రైతులకు వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యల పై అవగాహన కల్పించడం జరిగింది. రైతులు వివిధ పంటలలో మంచి వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విలసిత, శివశంకర్, భూమేశ్వర్, రైతు సేవ సిబ్బంది మధు లింగన్న స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా,పరిశుభ్రత అందరి బాధ్యత

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరు కలసికట్టుగా పారిశుధ్యం,పరిశుభ్రత పై పాటు బడి బాధ్యతగా స్వచ్ఛత హి సేవా సాధ్యమవుతుందని జిల్లా బిసి కార్పోరేషను ఈడి,మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుసేన్ తెలియజేసారు.చాగలమర్రి పట్టణంలో పంచాయతీ రాజ్,వైద్య, ఆరోగ్య,విద్య, ఐసిడిఎస్,తదితర శాఖల అధికారులు,సిబ్బంది కలపి మంగళవారం స్వచ్ఛత హి సేవా ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ పరిశుభ్రత పై నినాదాలు చేసారు.అనంతరం గాంధీ సెంటర్లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత హి సేవా పై ప్రసంగించారు.కార్యక్రమం లో సర్పంచ్ తులసమ్మ, నంద్యాల డిఎల్పిఓ రాంబాబు,ఎంపీడీఓ మహబూబ్ దౌలా,ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్,ఎంఈఓలు అనురాధ, న్యాంతుల్లా,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల,హెల్త్ సూపర్వైజర్ రాంలింగారెడ్డి,మండల పరిషత్ కార్యాలయ,గ్రామపంచాయతి,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## బీజేపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం విజయవంతం


కేక్ కట్ చేస్తున్న బిజేపి నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయం నందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ అసెంబ్లీ కన్వీర్ బి.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యవైశ్య అద్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్ పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి బిజేపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నందు దాదాపుగా 50మంది బిజేపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివక్రిష్ణ యాదవ్, మండలాద్యక్షులు యాదగిరి, అవుకు, కొలిమిగుండ్ల మండల నాయకులు రామసుబ్బయ్య, హరిక్రిష్ణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఆళ్లగడ్డలో స్వచ్ఛత హి సేవ ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



ర్యాలిని ప్రారంబిస్తున్న కమీషనర్ వెంకటరామిరెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, అతిసార మలేరియా వ్యాధుల నివారణకు ముఖ్యంగా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని పారిశుద్ధ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూ సూచించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అనంత విద్యార్థులు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అనంత కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అనం తరామ సుబ్బారెడ్డి ఎంపికైన క్రీడా విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందుండడం సంతోషంగా ఉందని ఈనెల 21, 22న నెల్లూరులోజరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వారుమంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విజయలక్ష్మి, వ్యాయా మ ఉపాధ్యాయులు వెంకటరమణ లు పాల్గొన్నారు.

## మిరపలో చీడ పీడల నివారణ సాధ్యం

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :**మిరపలో సమర్థవంతమైన చీడపీడల నివారణ గోద్రెజ్ అగ్రోవెట్తోనే సాధ్యమని సంస్థ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ "మిరప పంట ఆరోగ్యకరంగా ఉండాలంటే గ్రాసియాతోనే ప్రారంభించండి" అని రైతులను గోద్రెజ్ అగ్రోవెట్ ప్రోత్సహి స్తుందన్నారు. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57 శాతం మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించిందని గుర్తు చేశారు. మిరప 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు(త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణ, వాటి విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తున్నాయని తెలిపారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని పునరుద్ఘాటిస్తుందని రాజ వేలు ఎన్.కె అన్నారు. ఎకరానికి 160 మి.లీ. గ్రాసియాని 2 సార్లు వినియోగించటం కోసం సిఫార్సు చేస్తున్నామని - మొదట 15-25 రోజుల మధ్య.. తర్వాత 10 రోజుల వ్యవధిలో రెండో సారి వినియోగించమని సిఫార్సు చేస్తున్నామని రాజవేలు స్పష్టం చేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..




**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** డోన్ పట్టణంలోని బ్రహ్మం గారి ఆలయంలో మంగళవారం డోన్ తాలూకా విశ్వ బ్రహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు వీర నారాయణ ఆచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఎంతో అవసరమైన కమ్మరి,వడ్ల,స్వర్ణకార లాంటి మొదలైన చేతి వృత్తులను సృష్టించిన మహనీ యుడు విశ్వకర్మ అని ,అందరూ ఆయన అడుగుజాడలలో నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కె.నరసయ్య ఆచారి,శివకృష్ణ ఆచారి,పలుకూరు బ్రహ్మయ్య ఆచారి,తోపెడ బ్రహ్మయ్య,కోయిలకొండ నాగరాజు,కొత్తపల్లి శ్రీనివాసులు ఆచారి,కార్పెంటరు యూనియన్ నాయకులు వలి, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మందులు పంపిణీ..



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించిన 1మరియు2, బింగి దొడ్డి, మాదాపూర్, శ్రీరంగాపురం లక్ష్మీనగరం, గ్రామాలలో సంబంధించిన అంగన్వాడి సెంటర్స్19, స్కూలు 22 మొత్తం పిల్లల సంఖ్య 2, 259 గాను 1930 పిల్లలకు నులిపురుగుల టాబ్లెట్లను ఇవ్వడం జరిగినది. మంగళవారం ఆబ్సెంట్ అయినా పిల్లలకు మా 25 వ తారీఖున వేయించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్ ఎం.నాగలక్ష్మి, నాగన్న ఎం.ఎల్.హెచ్‌పి మేఘన, పుష్పలత,ఆదిలక్ష్మి, మణెమ్మ, ఏఎన్ఎం కె.వెంకటేశ్వరమ్మ, శారద, మహేశ్వరమ్మ, వీణ, ఓ. వెంకటేశ్వరమ్మ, భారతి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవలో అందరూ భాగస్వాములు కండి

మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి




జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ గంగిరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హి సేవలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఏపీయస్ ఆర్టీసీ డిపోమేనేజర్ అమర్నాథ్‌లు పిలుపునిచ్చారు.ముందుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛతను అనుసరించి మేము స్వచ్ఛత కొరకు కట్టుబడి ఉంటామని,అందుకొరకు మా సమయాన్ని అంకితబద్ధం చేస్తామని, సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు చొప్పున పరిశుభ్రత కొరకు స్వచ్ఛందంగా పాటుపడతామని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తవెయ్యమని, ఇతరులతో వెయ్యనీయమని, పరిశుభ్రత అన్నది దైవంతో సమానమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు తమ వంతు కృషి చేస్తామని మహిళలతో, ఉద్యోగులతో, ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతే సేవ పక్షోత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 1వ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నీరజ, మనోహర్ రెడ్డి, శానిటరీ ఇన్స్ స్పెక్టర్ శీనివాసులు, ఏఈలు శరత్ చంద్ర, మదన్, శానిటరీ కార్యదర్శి లక్ష్మన్న, అంజి, లోకేష్, మెప్మా విభాగం మిషన్ కోఆర్డినేటర్ జయవర్ధన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో "స్వచ్ఛత హి సేవ భారత్"



**గడివేముల,మేజర్‌న్యూస్:** గడివేముల మండలంలోఅన్ని గ్రామపంచాయతీలలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం మంగళవారం నాడు ప్రారంభమైందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచడం, పారిశుధ్య పనులు చేసే వారికి ఆరోగ్య సేవలు అందించడం,వారికి మెడికల్ టెస్టు చేయడం,వారికి ఆరోగ్యభీమల గురించి అవగాహన కల్పించి,భీమా చేయించడం,గ్రామాలలో చెత్త దిబ్బలను గుర్తించి, వాటిని తొలగించి,ఆ చుట్టుపక్కలలో నివసిస్తున్న వారిని అవగాహన కల్పించి చెత్త వేయకుండా చేయడం,షాపులు,హొటల్ ఉన్న వారిని చెత్త బుట్ట పెట్టుకొని,వాడాలి,చెత్తను బయట గాని,రోడ్డు పై గాని,కాలువలలో వేయకుండా నిరోధించడం...ఇంటింటికీ తిరిగి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు .అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి లేదా నిర్మూలించాలి అనే సంకల్పం ప్రజలలో తీసుకోరావడానికి అనే పలు అంశాలతో మండలంలోని అన్ని గ్రామాలలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి ఒకటి అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతున్నారు. గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మనోహరంగా ప్రతిజ్ఞ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో , గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## చెత్త రహిత నిర్మాణమే భారత దేశ లక్ష్యం

- స్వచ్ఛత హి సేవా" లో పాల్గొన్న ఎమ్మెల్యే
- కడుమూరులో పి.ఎం.ఏ.వై గృహాలు ప్రారంభం
- స్వచ్ఛత హి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే జయసూర్య




**మిడుతూరు మేజర్ న్యూస్ :** చెత్త రహిత నిర్మాణమే భారతదేశ లక్ష్యంగా అందరూ భాగస్వామ్యులు కావాలని నందికొట్కూరు శాసనసభ సభ్యుడు గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛభారత్ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత హి సేవా పేరిట సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రోజుకు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గతంలో మరుగుదొడ్ల నిర్మాణాలను కేంద్ర ప్రభుత్వం ఒక ఉద్యమంలా చేపట్టి లక్ష్యాలను సాధించిందని గుర్తు చేశారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ ఒక్క కార్యక్రమం విజయవంతం కాదని, నేటి నుంచి చేపట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమ లక్ష్యాలను నెరవేర్చాలని కోరారు.సమాజం పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి, ఆరోగ్యం సాధ్యమన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయడం ఆరోగ్యకరమైన లక్షణం కాదని, ఇటువంటి అలవాట్ల నుండి మార్పు తెచ్చేందుకే స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.నియోజవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు లక్ష్యాలు నూరుశాతం సాధించడానికి సంబంధిత అధికారులు, ప్రజలు కృషి చేయాలని కోరారు.అపరిశుభ్రంపై యజ్ఞం చేయాలని, అపరిశుభ్రత కారణంగా భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలుగుతుందని, రోగాలు ప్రబలుతాయని పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రోడ్లపై చెత్తను వేయకుండా గ్రామపంచాయతీ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని సూచించారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన నూతన గృహాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.కాలనీ వాసులతో మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాలు, వసతులపై ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. మిర్చి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు కస్తూరిబా బాలికల విద్యాలయం నుండి మిడుతూరు బస్టాండ్ ఆవరణంలో మానవహారం నిర్వహించి విద్యార్థులచే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ర్యాలీ నిర్వహించి స్లోగన్స్ ఇచ్చారు . ఇంటింటికి తిరిగి సర్పంచ్ జయలక్షమ్మ ఆధ్వర్యంలో పోడి చెత్త తడి చెత్త బుట్టలు పంపిణీ చేశారుమానవహారం లో టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి వంగల శివరామిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి .నాగ శేషాచల రెడ్డి, ఈవో ఆర్డీ ఫక్రుదిన్ డిప్యూటీ తహసిల్దార్ షనవాజ్ టిడిపి నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, కమతం వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇద్రుస్, చాకర్ వలి, చెట్కూర్ నరసింహా గౌడ్ , సేబ్ భాష,గ్రామ సర్పంచ్ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే తనిఖీ

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలోని సంక్షేమ సాంఘిక బాలికల వసతి గృహాన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తనిఖీ చేశారు బియ్యం వంట వంట సరుకులు కూరగాయలను పరిశీలించారు.మినరల్ వాటర్ ప్లాంట్ పని చేయక పో వడంపై ఆరా తీశారు విద్యార్థినీల ప్రవేశం రికార్డుల్లో కులం పేరు కనబరచా లేదని ఆగస్టు 31కే పూర్తి చేయాల్సి ఉండ గా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.హాజరుపట్టీలో అటెండెన్స్ రిజిస్టర్‌లో హాజరులు లేకపోవడం ఏంటని వార్డెన్ అనితను ప్రశ్నించారు. నేషనల్ హైవే విస్తరణ పనుల్లో వసతి గృహం కొంతమేర పోతుందని వాటికి సంబంధించిన పరిహారం అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వసతి గృహం పరిశీలించి వసతులపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు మండల అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు,మధుకృష్ణ,రాయపాటిగోవిందు,సురేష్ ఉన్నారు.



# అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ★ పంటల బీమా తక్షణమే అందించండి
- ★ రైతులకు ఇంత వరకు అందని పెట్టుబడి సహాయం
- ★ కన్నీటి తుడుపుగా పంటల బీమాపై చర్యలు
- ★ గోనెగండ్ల మండలంలో మాజీ ఎంపి బుట్టా పర్యటన


రైతు గోడును వింటున్న బుట్టారేణుక

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకుని ప్రభుత్వం పంటల బీమా అందించి లన్నదాతలను అప్పుల ఊబి నుండి కాపాడాలని , అలాగే ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా పెట్టుబడి తమ ప్రభుత్వం ఇస్తానన్న సహాయం రూ. 20 వేల అందించాలని మాజీ ఎంపి వైకాపా ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక పేర్కొన్నారు. ఆమె మండలంలో వేముగోడు, పుట్టపాశం, హంద్రి కైరవాడి గ్రామాల్లో ఇటీవల అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వేరుశనగ, టమోట, ఉల్లి పంటలను పరిశీలించారు. అక్కడ రైతులు పెట్టుకున్న పెట్టుబడులు కూడా రాక అప్పుల తీరక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన ఆమె దే శానికి వెన్నెముక లాంటి రైతుకు ఎన్నికల ముందు ఇస్తానన్న పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలు ఇంతవరకు ప్రభుత్వం అందించకపోవడంలో రైతులు అప్పులతో వ్యవసాయాన్ని నెట్టుకొస్తున్నారన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేసినా అతివృష్టి, అనావృష్టిలతో ఆదోని డివిజన్‌లో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతిక అందకుండా పోతున్నాయని వారు లభోదిభో మంటున్నా పాలకులు పంటల నమోదును నత్తకు నడక నేర్పినట్టు చేపడుతున్నారని విమర్శించారు. గత వైసిపి పాలనలో 5 ఏళ్లు 13, 500 రూపాయలు పెట్టుబడి సహాయం ఖరీఫ్ రభి సాగుకు ఉపయోగపడేలా అందించడం జరగిందన్నారు. ఏ ఏడాదికి ఆ ఏడాది పంటల భీమా అందించిన విషయం అమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. టిడిపి అధికారంలో వస్తే రైతులకు మేలు చేస్తామని ఎన్నికలు అయ్యాక నాలుగు నెలలు గడిచి పోయినా కనీసం ఇచ్చిన హామీ ఒక్కటి అదే పెట్టుబడి సహాయం అందించలేక పోయ్యారని దుయ్యబట్టారు. ఇక అదే అందని ద్రాక్ష అయిపోయిందని ఇక రైతులకు పంటల భీమా అయినా అందుతుందా లేదా అని ఆశ, నిరాశలతో కర్షకులు తల్లడిల్లుతున్నారన్నారు. ప్రభుత్వం సహకారం అందకపోతే ఎమ్మిగనూరు ప్రాంతంలో రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని ఇది పాలక ప్రభుత్వ నేతలు గుర్తించి అన్నదాతలను ఆదుకోవాలని సూచించారు. వర్షాలకు తడిసిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుకు జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిన బాద్యత తీసుకోవాలన్నారు. పంటలు పరిశీలించిన పంట పొలాల్లో రైతులు గోడు వినడానికి కూడా బాదేస్తుందన్నారు. పంటల నమోదు చేపట్టలేక పోవడం అధికారుల తప్పిదమా.. పాలకుల నిర్లక్ష్యమా అర్థం కావడం లేదన్నారు. వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతింటే వ్యవసాఎయవాఖ అధికారులు కేవలం 5 శాతం పంటలే నష్టం వాటిల్లినట్టు లెక్కలు తేల్చుతున్నారు. పూర్తిగా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందేలా చూడాలన్నారు. లేకపోతే అన్నదాతల సమస్యలపై వైకాపా నిరంతర పోరాటం చేపడుతుంద న్నారు. ఈకార్యక్రమంలో బుట్టానీలకంఠప్ప, మాజీ ఎపిపి కృష్టారెడ్డి,ప్రమోద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బండేనవాజ్, ,కాశి విశ్వనాథరెడ్డి,దొరబాబు,మురళినాయుడు, మన్సూర్, గోవిందు, గడ్డం నారాయణరెడ్డి, రాముడు, రవికుమార్‌రెడ్డి, పెద్దారెడ్డి, మహేశ్వరరెడ్డి, గంగాదర్, పాండురంగారెడ్డి, రాంరెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాపులు, పులికొండ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న బుట్టా

## భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్** :కల్లూరు అర్బన్,27వ వార్డ్ గుత్తి పెట్రోల్ బంక్,శ్రీరామ్ నగర్ కాలనిలో పలు అభివృద్ధి పనులలో భాగంగా మంగళవారం రూ.25 లక్షల విలువ గల డబ్ల్యూ బిఎం రోడ్డు భూమి పూజా కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కేతురు మధు,విశ్వం,చరణ్ యాదవ్,రవి,బిజెపి నాయకులు రామ్మోహన్ రెడ్డి,సంబధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎంపీ

### విశ్వాన్ని సృష్టించిన రూపకర్త

# విరాట్ విశ్వకర్మ భగవాన్

### - కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** విశ్వాన్ని సృష్టించిన రూపకర్త విరాట్ విశ్వకర్మ భగవాన్ అని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని అనుసరించి ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా బీసీలందరూ అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బీసీలు, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకవస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. జేసీ బి.నవ్య మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ భగవాన్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విరాట్ విశ్వకర్మ భగవాన్ నైపుణ్యానికి, జ్ఞానానికి, టాలెంట్‌కి ప్రతీక అన్నారు. సృష్టి నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమన్నారు. మారుతున్న రోజులను మట్టి టెక్నాలజీని వినియోగించుకొని కార్పొరేట్‌కు ధీటుగా నైపుణ్యతను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందుగా శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ సంఘం నాయకులు ధనుంజయ్, కులమాల శ్రీనివాస ఆచారి, విజయ ఆచారి, కల్లూరు రాఘవ ఆచారి, ఆదినారాయణ ఆచారి, బత్తుల లక్ష్మికాంతయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిన తల్లి



**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి ఆసుపత్రిలో (శివమ్మఆసుపత్రి) మంగళవారం ఆళ్లగడ్డ కు చెందిన అవుల స్వప్న అనే గర్భిణీ స్త్రీ ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది. పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన స్వప్నకు డాక్టర్ మాధురి డాక్టర్ హనీషా, డాక్టర్ యశ్వంత్ రెడ్డి డాక్టర్ల బృందం ఆమెకు నార్మల్ డెలివరీ ద్వారా కాన్పు చేశారు. అనంతరం మొత్తం ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్లకు తల్లి జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డలు ఆసుపత్రిలో ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులకు స్వప్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఎం డి డాక్టర్. సారెడ్డి నరసింహారెడ్డి, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభించి... వదిలేశారు

- ◆ కార్యకలాపాలకు నోచుకోని సచివాలయాలు
- ◆ లక్షల ధనం వృధాగా కనిపిస్తున్న మారని అధికారుల తీరు
- ◆ చిన్న చిన్న పనులు పూర్తి చేయడానికి ఆసక్తి చూపని గుత్తేదారులు



కార్యకలాపాలకు నోచుకోని సచివాలయాలు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రజలకు పౌర సేవల అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ అందుకు అనుగుణంగా నిర్మించిన భవనాలు కార్యకలాపాలకు నోచుకోని వింత పరిస్థితి బండి ఆత్మకూరు మండల కేంద్రంలో దర్శనం ఇస్తుంది. దాదాపు 80 లక్షలతో నిర్మించిన రెండు సచివాలయ భవనాలు ప్రజల అవసరాలు తీర్చలేక వృధాగా పడి ఉన్నాయి. ఒక్కొక్క సచివాలయాలలో కనీసం 10 మంది ఉద్యోగులతో కలిపి 20 మంది సచివాలయ ఉద్యోగులు అరకొర సౌకర్యాలతో పాత పంచాయతీ,వెలుగు భవనాలలో సేవలు అందజేస్తున్నారు. మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో సచివాలయం-1 గ్రామ పెద్ద శివాలయం దగ్గర, సచివాలయం-2 ప్రభు ఆసుపత్రి దగ్గర భవనాలు రూ.80 లక్షలు పెట్ట గత ప్రభుత్వం హయంలో మార్చి లో ప్రారంభించారు. రెండు సచివాలయాలను ప్రారంభించి ఆరు నెలలు అవుతున్నా ఇప్పటివరకు కార్యకలాపాలకు నోచుకోక పోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన సచివాలయాలు వృధాగా ఉండడంతో ప్రభుత్వ భవనాలు ఉపయోగించుకోవడంలో మండల అధికారులకు చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలవుతున్న ప్రజా సేవల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను వాడుకలోకి తీసుకోని రావడంలో నిర్లక్ష్యం కూడా కనిపిస్తుంది.గతంలో ప్రభుత్వ భవనాలను నిర్మించడంలో అధికారులను పరుగులు పెట్టించిన జిల్లా అధికారులు వాటిని వినియోగం తేవడంలో కిందిస్థాయి సిబ్బందికి సరియైన సూచనలు ఇవ్వలేదని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. సచివాలయ భవనాల వినియోగంపై మండల అధికారులను విచారించగా ఇంకా పనులు పెండింగ్ లో ఉన్నాయని పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారు. రెండు సచివాలయాలలో చిన్నచిన్న పనులు పూర్తి చేయడానికి గుత్తేదారులు చేతుల ఎత్తేయడంతో లక్షలు పోసి కట్టిన ప్రభుత్వ భవనాలు ఆరు నెలలుగా నిరుపయోగంగా మారాయి. పెండింగ్లో ఉన్న భవనాలను ఎందుకు ప్రారంభించారో, భవనాలు పూర్తవకుండానే బిల్లుల చెల్లింపులు ఎందుకు చేశారోనని అధికారులను బండి ఆత్మకూరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.